ప్రజాశక్తి
మంగళవారం 07 అక్టోబర్ 2025
5
కర్నూలు

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ.జనార్ధన్‌రెడ్డి, టిజి.భరత్

అక్కడే తాగండి.. ఊగండి..!

• వైన్ షాపుల వద్ద పర్మిట్ రూములకు గ్రీన్ సిగ్నల్

• ఏర్పాట్లు చేసుకుంటున్న దుకాణదారులు

మద్యం మరింతగా పారేందుకు రాష్ట్ర ప్రభుత్వం గేట్లు ఎత్తేసింది. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూములు ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తులు స్వీకరిస్తోంది. దీంతో మద్యం దుకాణదారులు పర్మిట్ రూములకు అనుమతి పొందేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీనిపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా వైన్ దుకాణాల వద్దనే పర్మిట్ రూములను ఏర్పాటు చేసేకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత ప్రభుత్వం నిషేధించిన మద్యం పర్మిట్ రూమ్‌లపై నిబంధనలు కూటమి ప్రభుత్వం ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు ఒక్కొక్క రూమ్ పర్మిట్‌కు సంవత్సరానికి రూ.5 లక్షలు చలానా రూపంలో చెల్లించి లైసెన్స్ పొందాల్సి ఉంది. గరిష్టంగా 1000 అడుగులు ఉండేలా, శానిటేషన్, హ్యాండ్‌వాష్, తాగునీటి సౌకర్యం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే పర్మిట్ రూమ్ వద్ద కిచెన్‌ను నిషేధించింది. కేవలం స్నాక్స్ మాత్రమే తినడానికి అనుమతి ఇచ్చింది. అయినప్పటికీ మద్యం షాప్‌ల వద్దే మందుబాబులు మద్యం సేవించడానికి వెసులుబాటును ఈ ఉత్తర్వుల ద్వారా ప్రభుత్వం కల్పించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. కర్నూలు జిల్లాలో 99 మద్యం దుకాణాలు, నంద్యాల జిల్లాలో 105 దుకాణాలు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 204 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఇప్పటికే అనేక చోట్ల పాఠశాలలకు, దేవాలయాలకు, ఆసుపత్రులకు దగ్గరలో మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఆ మద్యం షాప్‌ల ముందు వెళ్లాలంటేనే పాదచారులు, ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మద్యం షాపుల వద్ద పర్మిట్ రూముల ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో ఆయా దుకాణాల యజమానులు ఇప్పటికే నడుపుతున్న అనధికార పర్మిట్ రూములను అధికారిక పర్మిట్ రూములుగా ఏర్పాటు చేసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సుదూర ప్రాంతాల్లో అయితే ఎవ్వరికి అభ్యంతరం ఉండదు. కానీ ఏకంగా నివాస ప్రాంతాల మధ్య ఉంటున్న మద్యం షాప్‌ల పక్కన రూములకు పర్మిట్ ఇస్తే ప్రజలకు అసౌకర్యంతో పాటు పలు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి లేకపోలేదని పలువురు పేర్కొంటున్నారు.

పర్మిట్ రూముల నిర్ణయం ఉపసంహరించుకోవాలి

సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని విధించాల్సిన ప్రభుత్వం ఆదాయం కోసమని మద్యం షాపులకు టెండర్లు నిర్వహించి మద్యం షాపులను విచ్చలవిడిగా ఏర్పాటు చేశారు. అది సరిపోదన్నట్లు పర్మిట్ రూములను అనుమతి ఇవ్వడం దుర్మార్గం. 60 ఏళ్ల బతకాల్సిన వారు మద్యం అధికంగా సేవించడం వల్ల 30 ఏళ్లకు 35 ఏళ్లకే మృతి చెందుతున్నారు. కుటుంబాలు చిన్నభిన్నం అవుతున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అనధికార పర్మిట్ రూముల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. మద్యం షాపులను కూడా నియంత్రించాలి.

- ఎన్.అలివేలు, ఐద్వా జిల్లా కార్యదర్శి.

ప్రధాని పర్యటన ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు - జిఎస్‌టి సంస్కరణల వేడుకకు హాజరు
- ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటిస్తున్నారని మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, బీసీ.జనార్ధన్ రెడ్డి, టిజి.భరత్ పేర్కొన్నారు. సోమవారం కర్నూలు రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లపై ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు కూటమి నేతలతో మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కర్నూలు ఓర్వకల్లు ప్రాంతాల్లో ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లను మంత్రులు పరిశీలన చేశారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 3 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నామని, జిఎస్‌టి సంస్కరణలు, జిల్లా అభివృద్ధి గురించి సమావేశంలో వివరిస్తారన్నారు. కర్నూలు, ఓర్వకల్ ప్రాంతాల్లో జరిగే ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లను పూర్తిచేయాలన్నారు. మంత్రులు టిజి.భరత్, బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ వీర పాండియన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారంతో ఉమ్మడి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేస్తామని తెలిపారు. కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పర్యటన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు బిటి.నాయుడు, బీద రవిచంద్ర, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, నంద్యాల కలెక్టర్ రాజకుమారి, ఎస్‌పి సునీల్ షెరాన్, ఎమ్మెల్యేలు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి, భూమా అఖిల ప్రియ, గౌరు చరిత, కెఇ.శ్యాం బాబు, పార్థసారథి, బొగ్గుల దస్తగిరి, టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, కూటమి నాయకులు పాల్గొన్నారు..

నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

- రాష్ట్ర కన్వీనర్ ఎమ్‌డి.ఆనంద్ బాబు - కలెక్టరేట్ ఎదుట కాటికాపరుల ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కాటికాపరులను వృత్తి దారులుగా గుర్తించి నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని గుంతలు తీసే కాటికాపర్ల సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎండి.ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం స్మశానంలో గుంతలు తీసి పూడ్చే కాల్చే కాటికాపరుల సంఘం ఆధ్వర్యంలో కర్నూలుబ నగరంలోని అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ దాకా నల్ల చొక్కా, తెల్ల పంచ, ఎర్ర కండువా, పట్టుడు కర్రతో వినూత్న ప్రదర్శన చేసి, ధర్నా చేశారు. ఎస్‌జికెఎస్ జిల్లా అధ్యక్షులు బేగరి తిక్కప్ప అధ్యక్షతన జరిగిన ధర్నా నెద్దేశించి ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎండి ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, డి విజయమ్మ, ఎపిడికెఎస్, ఎపిసివి ఎస్ జిల్లా కార్యదర్శులు బి.కరుణాకర్, సుమాల అంతోని మాట్లాడారు. చనిపోయినది ఉన్నతుడైనా పేదవాడైనా భేదభావం లేకుండా అంతిమ సంస్కారం నిర్వహించే కాటికాపరుల బతుకులను సంస్కరించాలనే చిత్తశుద్ధి పాలకులకు లేకుండా పోయిందన్నారు. వృత్తి భద్రత కోసం అసెంబ్లీలో చట్టం చేసి వృత్తిదారులందరినీ నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఎస్‌జికెఎస్ కౌతాళం మండల కార్యదర్శి వీరేష్, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి రాజారమేష్, మంత్రాలయం మండల కార్యదర్శి సురేష్, కల్లూరు మండల కార్యదర్శి మదనగోపాల్, ఆదోని మండల కార్యదర్శి యువరాజ్, కోసిగి మండల కార్యదర్శి ఫిలిప్, సి.బెళగల్ మండల కార్యదర్శి నాగన్న, గూడూరు మండల కార్యదర్శి రవి, కోడుమూరు మండల కార్యదర్శి ప్రకాశం, క్రిష్ణగిరి మండల కార్యదర్శి బజారి, వెల్దుర్తి మండల కార్యదర్శి నాగరాజు, గోనెగండ్ల మండల కార్యదర్శి కరుణాకర్, కర్నూలు మండల కార్యదర్శి వెంకటేష్, ఓర్వకల్లు మండల కార్యదర్శి రామకృష్ణ, పెద్ద కడుబూరు మండల కన్వీనర్ ఈరన్న తదితరులు ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు భాస్కర్, యేసు రాజు, మారయ్య, తిమ్మన్న, అంజి, మారెప్ప, ఈశ్వరయ్య, అనిల్ తోపాటు మరో 500 మంది కాటికాపరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

డిసిసి అధ్యక్ష స్థానం ఎవరికి..?

-కొన్ని నెలలుగా ఖాళీగానే
- నంద్యాలకు చెందిన నేత తీరుపై అసహనం -9న ఎఐసిసి పరిశీలకులు రాక

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష స్థానం పీటముడి వీడడం లేదు. గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీని నడిపించే సారథి లేకపోవడంతో ఆ పార్టీ కార్యకర్తలు స్తబ్దతగా ఉన్నారు. నెలలు తరబడి పిసిసి అధిష్టానం పేర్ల పరిశీలన చేస్తుంది . పూర్తిస్థాయి అధ్యక్ష నియామకాన్ని చేపట్టడం లేదు. కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష స్థానం గత కొన్ని నెలలుగా ఖాళీగా ఉంది. మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ , డిసిసి అధ్యక్షుడుగా ఉన్న సమయంలో చోటు చేసుకున్న వివాదంతో ఆయనను సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసిన అనంతరం కొన్ని నెలలకే బిజెపిలో చేరారు. అప్పటినుండి కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జి బాధ్యతలను నంద్యాలకు చెందిన డిసిసి అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యకలాపాలన్నిటిని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జిలానిబాషా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లేకపోవడంతో నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. . జిల్లా స్థాయిలోనే పార్టీని నడిపించే నాయకుడు లేకపోవడంతో నిరుత్సాహంతో ఉండిపోయారు. పార్టీ కార్యకలాపాలను నంద్యాలకు చెందిన నేతకు అప్పగించిన తీరుతో కూడా నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక తీరులో ఆ నేత సిఫార్సుతోనే అధిష్టానం ఎంపిక చేసినట్లు విమర్శలున్నాయి. సదరు నేత తీరుపై కొంతమంది జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ జిల్లా కార్యకలాపాలపై సదరు నేత పెత్తనం ఏమిటని మండిపడుతున్నారు. కర్నూలు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసిన రాంపుల్లయ్య యాదవ్ ఇటీవల పార్టీని వీడి వైసిపిలో చేరారు.

కార్యాలయంకు వస్తున్న ఆదాయంపై కన్ను

జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం చుట్టూ ఉన్న నెలసరి బాడుగల ద్వారా వస్తున్న ఆదాయంపై కూడా పిసిసి అధిష్టానం కన్ను వేసింది. కార్యాలయానికి వస్తున్న బాడుగుల ఆదాయాన్ని నేరుగా రాష్ట్ర కార్యాలయానికి పంపాలని ఆదేశించడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండిపడ్డారు. పార్టీ కార్యక్రమాలకు వినియోగించాల్సిన నిధులను రాష్ట్ర కేంద్రానికి పంపితే తమ పరిస్థితి ఏంటని నాయకులు, కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

9న కాంగ్రెస్ విస్తత సమావేశం

ఈనెల 9న కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించేందుకు సన్నద్ధమయింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి గణేష్ కుమార్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి హాజరుకానున్నారు. ప్రధానంగా ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష నియామకంపై కసరత్తు చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

డిసిసి సమావేశంలో మాట్లాడుతున్న మాజీ అధ్యక్షులు శైలజానాథ్ (ఫైల్)

జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఉపశమనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తగ్గించిన జిఎస్‌టి ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిందని జెసి డాక్టర్ బి.నవ్య అన్నారు. సోమవారం బళ్ళారి చౌరస్తా దగ్గర ఎస్‌ఎపి క్యాంప్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జిఎస్‌టి తగ్గింపు ప్రదర్శనను జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జెసి అక్కడ ఏర్పాటు చేసిన కార్, ట్రాక్టర్ , మోటార్ సైకిల్, స్కూటీ, ఔషధ స్టాల్, బుక్ స్టాల్, ఎలక్ట్రానిక్ గూడ్స్, టూత్ పేస్ట్ ,బ్రష్ ,షాంపు ఆయిల్, మొదలగు స్టాళ్లను పరిశీలించి ఒక్కో స్టాలులో ఎంత శాతం జిఎస్‌టి తగ్గిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ నీరజ , జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి రాజా రఘువీర్ , జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్ వెంకట రాముడు ,ఎస్‌ఎపి క్యాంపు డిఎస్‌పి మహబూబ్ బాషా, అపోలో మెడికల్ సిబ్బంది ,ట్రాక్టర్ ,కార్ ,మోటార్ సైకిల్ షోరూం ప్రతినిధులు, బుక్‌స్టాల్, వివిధ వ్యాపారస్తుల యాజమాన్యాలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అర్జీలను గడువులోపు పరిష్కరించండి : అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులకు సూచనలు ఇచ్చారు. డిఆర్‌ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అజయ్ కుమార్ , అనురాధ, జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొండన్న జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఐలు ఆధ్వర్యంలో నిరసన తెలపుతున్న న్యాయవాదులు, మేధావులు

సిజెఐపై దాడి హేయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడిహేయమైందని పలువురు న్యాయవాదులు ఖండించారు. దాడిని ఖండిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహం ఎదుట ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఐలు జిల్లా అధ్యక్షులు సింగరాజు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఐలు నాయకులు, సీనియర్ న్యాయవాదులు బి.మురళీమోహన్, న్యాయవాది బి.చంద్రుడు , ఐఎల్ నాయకులు సీనియర్ న్యాయవాది రవికాంత్ ప్రసాద్, కృష్ణమూర్తి, ప్రముఖ ఆర్థికవేత్త మన్సూర్ రెహమాన్ మాట్లాడారు. భారత అత్యున్నతమైన న్యాయస్థానంలో ఉండే ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సాధారణ ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందన్నారు. ఈ దాడితో యావత్తు భారతం ఆందోళనకు గురైందని అన్నారు. ఇది భారత రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని అటువంటి వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఆలోచన విధానాలతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థ పైన న్యాయమూర్తుల పైన దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాతంత్ర వాదులు ఈ దాడిని ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఐలు నాయకులు మహేష్, రాజేంద్రప్రసాద్, ప్రసాద్, రఫీ ఆనందు దాదాపు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

సిజెఐపై జరిగిన అవమానాన్ని సహించం: జయరాజు

కర్నూలు కార్పొరేషన్: సనాతన్ కా అప్మాన్ నహీ సహేగా హిందూస్తాన్" అనే నినాదంతో న్యాయవాది యూనిఫాంలో ఉన్న వ్యక్తి బహిరంగ కోర్టు లో భారతప్రధానన్యాయమూర్తి బిఆర్. గవాయ్ పై బూటు విసిరేందుకు ప్రయత్నించిన దారుణమైన చర్యను నేషనల్ లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ అండ్ ఈక్వాలిటీ సీనియర్ న్యాయవాది వై.జయరాజు నిర్ద్వంద్వంగా ఖండించారు. ఇది మనువాద మత ఆధిపత్య బ్రాహ్మణ శక్తులు న్యాయవ్యవస్థను కూడా బెదిరించడం తప్ప మరొకటి కాదన్నారు. రాజ్యాంగం , దాని సంరక్షకుడైన న్యాయవ్యవస్థపై దాడికి పాల్పడిన కేసు న్యాయవృత్తిపై ఒక మచ్చ. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం న్యాయవాదులు, బార్ కౌన్సిళ్లు, బార్ అసోసియేషన్లు ఐక్యంగా ఈ నేరపూరిత చర్యను ఖండించాలన్నారు.

కోడుమూరు హాస్పిటల్‌కు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి -కోడుమూరు: కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో 2025 గాను ఉత్తమ అవార్డు లభించింది. సోమవారం కర్నూలు కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పరిశ్రమల శాఖమంత్రి టిజి.భరత్, జాయింట్ కలెక్టర్ నవ్య చేతుల మీదుగా కోడుమూరు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి.నాగరాజు అవార్డు తీసుకున్నారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఆస్పత్రి సిబ్బంది కృషి, సహకారం వలనే స్వర్ణాంధ్ర స్వచంద్ర 2025 అవార్డుకు ఎంపికయినందుకు అభినందించారు.

షాపులను తొలగిస్తే ప్రధాని పర్యటన అడ్డుకుంటాం

-కమిషనర్ కార్యాలయం ముందు చిన్నవ్యాపారుల నిరసన
-షాపులను తొలగించబోమనే హామీతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : రోడ్డు సైడు చిన్న వ్యాపారుల షాపులను తొలగిస్తే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పర్యటనను అడ్డుకుంటామని చిన్న వ్యాపారుల సంఘం నాయకులు హెచ్చరించారు. నగరం సుందరీకరణ పేరుతో చిన్న వ్యాపారుల షాపుల తొలగింపును ఆపాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. కమిషనర్ స్టేట్ గెస్ట్ హౌస్‌లో ఉండటం వల్ల గెస్ట్‌హౌస్‌కు ర్యాలీగా వెళ్లి ఆందోళనకు దిగారు. మున్సిపల్ కమిషనర్ బయటికి వచ్చి షాపుల తొలగింపును అపుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. చిన్న వ్యాపారుల సంఘం (సిఐటియు) న్యూ సిటీ కార్యదర్శి మహమ్మద్ రఫీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నగర ఉపాధ్యక్షులు రాముడు, రాజశేఖర్ మాట్లాడారు. కర్నూలు నగరంలో వేలాదిమంది చిన్న వ్యాపారులు తోపుడు బండ్లు , చిన్న బంకులు, చిన్న ఫ్లాట్ ఫారం కట్టుకొని నీడ పెట్టుకుని వాహనాలకు ప్రజలకు రోడ్డుకు ఎటువంటి ఇబ్బంది రాకుండా వ్యాపారం చేసుకుంటూ తక్కువ ధరకు పళ్ళు ,పూలు, బట్టలు, కూరగాయలు, చిన్న వస్తు సామగ్రిలను, పుస్తకాలను చెప్పులను అమ్ముకుంటున్నారన్నారు. కర్నూలు కార్పొరేషన్ వారు రెడ్‌జోన్, గ్రీన్‌జోన్, ఎల్లోజోన్ పేరుతో చిరు వ్యాపారుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారన్నారు. కమిషనర్ మానవతా దృష్టితో సహృదయంతో చిరువ్యాపారులు వారి కుటుంబాల పొట్టగొట్టకుండా యధావిధిగా వ్యాపారం చేసుకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు. కొంతమంది అధికారులు ప్రధానమంత్రి మోడీ పర్యటన సందర్భంగా రోడ్డు సైడ్ ఉన్న చిన్న వ్యాపారుల షాపులు బంకులు, తోపుడు బండ్లు బుల్డోజర్‌తో తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి పర్యనటన సందర్భంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా షాపులు అన్నింటిని ముందు రోజు నుండి పర్యటన పూర్తయ్యే వరకు మూసి వేస్తామని తెలిపారు. చిన్న వ్యాపారుల జోలికివస్తే నరేంద్రమోడీ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. సిఐటియు న్యూ సిటీ ఓల్డ్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు నగేష్, అబ్దుల్‌దేశాయ్, నరసింహులు, విజయ రామాంజ నేయులు, సిఐటియు నాయకులు షరీఫ్, రామకృష్ణ, చిన్న వ్యాపారుల సంఘం (సిఐటియు) న్యూ సిటీ అధ్యక్షులు గోపాల్ , ఓల్డ్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎక్బాల్, శివ, నాయకులు ఎస్‌ఎండి గౌస్, మల్లి, గోపాల్, శ్రీను, విజయ్, అశోక్ ప్రసాద్ లక్ష్మయ్య వందలాది మంది చిన్న వ్యాపారులు పాల్గొన్నారు.

-కమిషనర్ కార్యాలయం ముందు నిరసన తెలపుతున్న చిన్నవ్యాపారులు

జిజిహెచ్‌ను సందర్శించిన డిఎంఇ రఘునందన్

-స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో మెరుగైన వైద్యసేవలందించాలి
-అన్ని విభాగాల హెచ్‌ఓడిలతో సమీక్ష

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) డాక్టర్ రఘునందన్ సోమవారం సందర్శించారు. ఆసుపత్రిలో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, స్కూల్ ఆఫ్ నర్సింగ్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విభాగాలను తనిఖీ చేసి, సంబంధిత వైద్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ పేషెంట్లకు నాణ్యమైన, సమయపాలనతో కూడిన సేవలు అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. బాధ్యతతో, సేవా భావంతో పనిచేయాలని సూచించారు. ఆయన పేషెంట్లతో మాట్లాడి చికిత్సా సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతిక పద్ధతులను మరింత విస్తృతంగా ఉపయోగించి సేవల నాణ్యతను పెంచాలని సూచించారు. స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనాన్ని పరిశీలించారు. కొత్త భవన నిర్మాణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించి ఎపిఎంఎస్‌ఐడిసి ఇంజనీర్లతో చర్చించారు. భవన నిర్మాణ పనుల పూర్తి వివరాలను సమర్పించవలసిందిగా, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీర్లకు ఆదేశించారు. నర్సింగ్ కాలేజీ హాస్టల్ వసతులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఎపిఎంఎస్‌ఐడిసి ఇంజనీర్లను ఆదేశించారు. అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో సమీక్షించారు. ప్రభుత్వ వైద్యులు బాగా పనిచేస్తున్నా సాంకేతికంగా దాన్ని ప్రజెంట్ చేయడం లేదని, ముఖ్యంగా ప్రతి కేసుకు ఆయుష్మాన్ భారత్ ఐడి నమోదు పూర్తి స్థాయిలో చేయడం లేదని, దీని వల్ల చేసిన పని కూడా సాంకేతికంగా చూపించ లేక పోతున్నామన్నారు. కేసు విషయంలో ప్రతి సాంకేతిక అంశాన్ని మరువకుండా నమోదు చేసి అప్లోడ్ చేయాలన్నారు. కాలేజి లోని డిపార్టుమెంట్ వారీగా ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ పోస్టుల ఖాళీల లిస్ట్ పంపాలని త్వరలో అన్ని పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా వైద్యులు సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయం వరకు తప్పకుండా విధుల్లో ఉండాలన్నారు. కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నర్సమ్మ మాట్లాడుతూ డిఎంఇ ఇక్కడే వైద్య బోధకుడిగా పనిచేసి రాష్ట్రస్థాయి డిఎంఇ పదవి అలంకరించి తొలిసారిగా కాలేజీకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది కెఎంసికి గర్వకారణం అన్నారు. నిబద్ధతతో పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. డిఎంఇ డాక్టర్ రఘునందన్‌ను ప్రిన్సిపల్, ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు. వైద్యాధికారులు, హెచ్‌ఒడిలు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రఘునందన్

ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 58 ఫిర్యాదులు : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించామని జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ అన్నారు. కర్నూలు ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో ఎస్‌పి విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్‌పి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 58 ఫిర్యాదులు అందాయని అన్నారు.

బాధితురాలి నుంచి వినతిని స్వీకరిస్తున్న ఎస్‌పి విక్రాంత్

సర్దార్ నాగప్పకు నివాళి అర్పిస్తున్న అతిథులు టిజి వెంకటేష్, తదితరులు

సర్దార్ నాగప్ప సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

స్వాతంత్ర్య సమరయోధునిగా కర్నూలు మొదటి ఎమ్మెల్యేగా పార్లమెంటు సభ్యునిగా పోరాటయోధునిక రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా సర్దార్‌నాగప్ప, ఆయన సతీమణి అమరావతి అమ్మ అందించిన సేవలు మరచిపోరాదని రాజ్యసభ మాజీ సభ్యులు టిజి. వెంకటేష్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక టిజివి కళాక్షేత్రంలో సర్దార్ నాగప్ప చరిత్ర పుస్తకావిష్కరణ ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగప్ప అమరావతి అమ్మ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పమాలను వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్యఅతిథి టిజి. వెంకటేష్ మాట్లాడుతూ సర్దార్ నాగప్ప రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా మన రాజ్యాంగ రచనలు కృషి చేశారన్నారు. ఆయన వారసుడిగా దామోదరం సంజీవయ్యను రాజకీయాల్లోకి తెచ్చారన్నారు. జిల్లా మొత్తం గర్వించదగిన నాయకుడు తెలిపారు. బిసి సంఘం అధ్యక్షులు నక్కల మిట్ట శ్రీనివాసులు, వేదిక సభ్యులు శేషయ్య, పెరికల రంగస్వామి, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, మాజీ మేయర్ బంగి అనంతయ్య, చంద్రశేఖర్ కల్కూర, జెఎస్‌ఆర్‌కె.శర్మ, సర్దార్ నాగప్ప కుటుంబ సభ్యులు కెవి.కృష్ణయ్య ఇనయ్ తుల్లా, డాక్టర్ పార్వతి, దళిత సంక్షేమ సంఘం నాయకులు ఇతరులు పాల్గొన్నారు. సర్దార్ నాగప్ప అమరావతమ్మ సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన పైన రాసిన పుస్తకాన్ని పెరికల రంగస్వామి బృందం ఆవిష్కరించింది.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి - ఆదోని

అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో ఆదోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో గత రెండు నెలలుగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల పత్తి, వేరుశనగ, ఉల్లి, టమోటా, మిర్చి వంటి పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచనా వేసి రైతులకు పంట నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. రైతులు రూ.వేల పెట్టుబడులు పెట్టి పండించిన పంట అధిక వర్షానికి దెబ్బతిని, దిగుబడి వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. వర్షాలు కురిసి నష్టం వాటిల్లుతున్నా ప్రభుత్వం, అధికారులు ఇప్పటివరకు పంట నష్టాన్ని అంచనా వేయకపోవడం దారుణమని విమర్శించారు. వచ్చిన అరకొర పంటకు కూడా గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. క్వింటా పత్తిని రూ.8,150కు కొనుగోలు చేయాల్సి ఉన్నా రూ.6 వేలకు మించి పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉల్లి రైతులకు కూడా ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ బాబుకు వినతి పత్రం అందజేశారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, జిల్లా కమిటీ సభ్యులు బాష, మండల కమిటీ సభ్యులు హనుమంతు రెడ్డి, చిన్న తిక్కన్న, ముత్తన్న, దస్తగిరి బాషా, పాండవగల్ హనుమంతు రెడ్డి, వ్యకాస నాయకులు కర్ణ, లక్ష్మన్న, సిఐటియు నాయకులు తిప్పన్న, డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - ఆదోని

అర్జీలను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టంలో వచ్చిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టంలో డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆదోని నుంచి పర్వతపురం వరకు రోడ్డు సరిగ్గా లేదని, మరమ్మతులు చేపట్టాలని గ్రామానికి వెంకటేష్ కోరారు. పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామంలో బస్టాండ్ నుంచి గ్రామ చావడి వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన ఎస్.రాజు తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం తన భర్త నాగప్ప అనారోగ్యంతో మృతి చెందారని, తనకు వితంతు పింఛను మంజూరు చేయాలని హోళగుంద మండలం ఇంగలద హాల్ గ్రామానికి చెందిన సుశీలమ్మ కోరారు. ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పద్మనాభ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పద్మజ, ఆర్‌టిఒ కార్యాలయపు పరిపాలన అధికారి రమాదేవి, ఆర్‌టిసి డిపో రఫీ పాల్గొన్నారు.

'మార్కెట్' ఉపాధ్యక్ష రేసులో రంగడు..!

ప్రజాశక్తి - దేవనకొండ

ఆలూరు మార్కెట్ యార్డు ఉపాధ్యక్ష రేసులో దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామానికి చెందిన టిడిపి మండల ఉపాధ్యక్షులు మల్లేపల్లి రంగడు రేసులో ఉన్నట్లు సమాచారం. టిడిపి ఆవిర్భావం నుంచి ఆయన తండ్రి మల్లేపల్లి సుంకన్న మాజీ జడ్‌పిటిసి కీర్తిశేషులు కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు గ్రూపుగా గుర్తింపు పొందారు. నాటి నుంచి టిడిపి బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, ఆమె భర్త, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆశీస్సులతో మార్కెట్ యార్డు ఉపాధ్యక్ష రేసులో ఉన్నారు. పార్టీకి విధేయునిగా ఉంటూ గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. పార్టీకి ఆయన చేస్తున్న సేవలకు గుర్తించి మార్కెట్ యార్డు ఉపాధ్యక్ష పదవి ఇవ్వనున్నట్లు టిడిపి విశ్వసనీయ వర్గాల సమాచారం.

నీటికుంటల్లా ప్రభుత్వ భవనాలు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - కౌతాళం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణమంతా వర్షపు నీరు నిల్వ ఉండి నీటి కుంటలను తలపిస్తున్నాయి. వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, రైతులు, మహిళలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాపించడమే కాకుండా, దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు ముక్కు మూసుకుని, బురద నీటిలోనే ప్రభుత్వ కార్యాలయాలకు చేరుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందో అధికారులే చెప్పాలి..!

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి కొన్ని అడుగుల దూరంలో ఉన్న పశు వైద్య కేంద్రం ఆవరణలో రెండు నెలల నుంచి నీరు నిల్వ ఉండి, పిచ్చి మొక్కలు మొలిచి దుర్గంధంతో వెదజల్లుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పాడి రైతులు వర్షాకాలంలో అనారోగ్యంతో ఉన్న మూగజీవాలను పశు వైద్య కేంద్రానికి తీసుకొస్తే, చికిత్స అందించడానికి వీలు లేకుండా పశు వైద్య కేంద్రం పరిస్థితి ఉంది. ఇక్కడి వాతావరణం చూస్తే పశు వైద్య కేంద్రానికి సుస్తి చేసినట్లు ఉంది. మండల కేంద్రమైన కౌతాళంలోనే ప్రభుత్వ కార్యాలయానికి కన్నెత్తి చూడని అధికారులు, ప్రజాప్రతినిధులు మారుమూల గ్రామాల్లో పరిస్థితులపై శ్రద్ధ ఉంచుతారా అంటూ ప్రజలు విమర్శిస్తున్నారు.

బదినేహాల్‌లో...

మండలంలోని బదినేహాల్ గ్రామంలో పశు వైద్య కేంద్రం, అంగన్వాడీ ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు చేరుకోవాలంటే మోకాళ్ల లోతు బురద నీటిలో దిగి వెళ్లాల్సిందే..! అంగన్వాడీ కేంద్రానికి చిన్నపిల్లలు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు..! ప్రజల ఇబ్బంది పట్ల సిపిఎం నాయకులు ఆందోళన చేపట్టి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగానే ఉన్నారు.

హాల్వి పంచాయతీ

మండలంలోని హాల్వి పంచాయతీ కార్యాలయం నీటి కుంటలో కొట్టుమిట్టాడుతోంది. గ్రామస్తులు వివిధ పనుల కోసం పంచాయతీకి రావాలంటే నీటి కుంటలో దిగాల్సిందే. ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో నిల్వ ఉన్న నీటిని తొలగించి గ్రావెల్ వేసి ఇబ్బందులను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

వర్షపునీటిలో ఉన్న బదినేహాల్‌లో అంగన్వాడీ కేంద్రం (ఫైల్)

మొహం చాటేసిన కార్యదర్శి

- పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

- ఎంపిడిఒకు బాధితుని ఫిర్యాదు

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని నెరణికి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ షఫీపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు. నంద్యాల జిల్లా మిడుతూరు గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య సోమవారం హోళగుంద ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనకు మిడుతూరులో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ షాపు ఉందని, కర్నూలు, నంద్యాల జిల్లాలోని పలు పంచాయతీలకు సున్నం, బ్లీచింగ్ పౌడర్‌తో పాటు ఇతర వస్తువులను సరఫరా చేస్తుంటానని తెలిపారు. 2023వ సంవత్సరం సెప్టెంబర్‌లో జరిగిన దేవరగట్టు బన్ని ఉత్సవాల కోసం తన వద్ద నెరణికి పంచాయతీ కార్యదర్శి షఫీ రూ.350 విలువ గల 100 సంచుల సున్నం, రూ.1,100 విలువ గల 80 బస్తాల బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేశారని, బిల్లులు వచ్చాక డబ్బులు చెల్లిస్తానని చెప్పారని అన్నారు. రెండేళ్లు పూర్తయినా డబ్బులు ఇవ్వకుండా ఫోన్‌కు సైతం స్పందించడం లేదని వాపోయారు. గతంలోనే పంచాయతీ ద్వారా రూ.1.23 లక్షలు బిల్లులు మంజూరు చేసుకుని ఆ డబ్బులను తన సొంత అవసరాలకు వాడుకున్నట్లు తనకు తెలిసిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ విషయంపై ఎంపిడిఒ విజయ లలితను వివరణ కోరగా... విచారణ చేపట్టి బాధితునికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

బాధితుడు వెంకట సుబ్బయ్య

మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఎమ్మిగనూరు పట్టణంలోని ఎన్‌టిఆర్ కాలనీ జి ప్లస్ త్రీ ప్రభుత్వ గృహాలకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం నాయకులు కోరారు. సోమవారం సిపిఎం పట్టణ కమిటీ కార్యదర్శి పి.గోవిందు, నాయకులు అబ్దుల్లా, రమేష్, బి.రాజు కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్‌టిఆర్ కాలనీ జి ప్లస్ త్రీ ప్రభుత్వ గృహాల్లో 'ఎ' బ్లాక్ 30 నుంచి 36 వరకు మౌలిక వసతులేక లబ్ధిదారులు అక్కడ నివాసాలు ఉండలేక పోతున్నారని తెలిపారు. తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ సౌకర్యం, వీధిలైట్లు, బాత్ రూములకు పైపులైన్ కనెక్షన్ లేకపోవడం, శివన్న నగర్ నుంచి జి ప్లస్ త్రీ వరకు మెయిన్ రోడ్డులో వీధిలైట్లు లేకపోవడం వంటి మొదలైన సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారని చెప్పారు. ముళ్లపొదలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల పాముల బెడదతో భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ముళ్ల కంపలను, క్యాన్సర్ మూలకమైన చెట్లను తొలగించాలని కోరారు. అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

డిప్యూటీ ఎంపిడిఒ ఇష్టారాజ్యం..!

- మద్యం తాగి విధులకు హాజరు

- ఉన్నతాధికారుల అండదండలు..?

- తలలు పట్టుకుంటున్న ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది

- ఆయన ప్రవర్తనపై మండిపడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - హోళగుంద

ఆయన పేరు చక్రవర్తి... పేరులో చక్రవర్తి ఉంది కదా అని తాను ఒక రాజు అనుకున్నారో ఏమో... తాను ప్రభుత్వ అధికారినని మరిచిపోయి ఇష్టమొచ్చినప్పడు కార్యాలయానికి అలా వచ్చి.. ఇలా వెళ్లిపోతున్నారు...

హోళగుంద ఎంపిడిఒ కార్యాలయంలో పోతురాజు మధు మోహన్ చక్రవర్తి డిప్యూటీ ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయానికి ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో ఎవరికీ తెలియదు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు చెప్పుకోనేందుకు వచ్చే ప్రజలు ఆయన కార్యాలయంలో లేకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే మండలంలోని ఓ గ్రామానికి చెందిన సర్పంచి తనయునితో పాటు ఓ పంచాయతీ కార్యదర్శితో కలిసి సచివాలయంలోనే మద్యం తాగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. వీటితో పాటు మద్యం తాగి విధులకు హాజర వుతున్నారని, సాయంత్రమయితే చాలు మండలంలోని పంచాయితీ కార్యదర్శులకు ఫోన్ చేసి మరీ మద్యం ఫుల్ బాటిల్ తెప్పించుకుంటున్నారని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం తాగి కార్యాలయానికి ఎలా వస్తారని ఎవరైనా ప్రశ్నిస్తే.. 'నాకు జిల్లా అధికారుల నుంచి డివిజన్ స్థాయి అధికారుల వరకు అండదండలు ఉన్నాయి. నన్ను ఎవరూ ఏమీ చేయలేర'న్న ధీమాను కిందిస్థాయి సిబ్బంది ముందు వ్యక్తం చేస్తున్నట్లు సిబ్బంది వాపోతున్నారు. కింది స్థాయి సిబ్బంది చిన్న తప్పు చేస్తే షోకాజ్ నోటీసులు ఇచ్చే అధికారులు, ఈయన విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో ఎవరికీ అర్థం కావడం లేదు. జిల్లా అధికారులు స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ ఎంపిడిఒపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై ఆదోని డిఎల్‌పిఒ తిమ్మక్కను వివరణ కోరగా... సంబంధిత అధికారికి మెమో ఇస్తానని, వార్తలు రాయకండి అంటూ సమాధానం ఇచ్చారు.



ఖాళీగా దర్శనమిస్తున్న డిప్యూటీ ఎంపిడిఒ చక్రవర్తి కుర్చీ

ఉత్సవ మూర్తులకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

ముగిసిన బన్ని ఉత్సవాలు

- నెరణికి చేరిన మాళమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు

ప్రజాశక్తి - హోళగుంద

దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు ముగిసినట్లు సోమవారం ఆలయ నిర్వాహకులు పూజారి గిరి మల్లయ్య స్వామి తెలిపారు. ఈనెల 2న బన్ని ఉత్సవం, 4న రథోత్సవం, 5న గొలుసు తెంపే కార్యక్రమంతో పాటు కంకణ విసర్జన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం దేవరగట్టు నుంచి మాళ మల్లేశ్వర స్వామి ఉత్సవమూర్తులు నెరణికి గ్రామానికి చేరడంతో ఉత్సవాలు ముగిశాయని, నెరణికి గ్రామంలో ఉత్సవమూర్తులకు ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా ఎస్ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

NAME CHANGE పత్రిక ప్రకటన

యావన్మదికి తెలియజేయడం ఏమనగా మా క్లయింట్ వై.ప్రియ గ్రీస్మ తండ్రి వై.విద్యాసాగర్ రెడ్డి, తల్లి వై.లత గా సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన్ నందు నా సర్టిఫికెట్ లో అక్షరదోషం ఉన్నందున నా పేరు, నా తల్లి తండ్రుల పేరు ఒరిజినల్ గా క్రింది విధంగా కలదు.

నా పేరు : Y.priya Greeshma

నా తండ్రి పేరు : Y. Vidyasagar Reddy.

నా తల్లి పేరు : Y.latha

పైన కనపరిచిన పేర్ల ప్రకారం గెజిట్ నందు పొందపరచడమైనది. అని నా క్లయింట్ పేర్లను యవన్మందికి తెలియజేయు చున్నాము.

K.BALARAMUDU
P. MURALI
Advocates Kurnool district,
Cell 9849722621.

IN THE COURT OF THE HON'BLE VII ADDL DIST. JUDGE: KURNOOL:
E.P.No.:152/2023 in A.A No.307/2021

Between:
M/s Shriram Finance Ltd,.
Represented by its GPA Holder.
...Claimant/Decree Holder
-Versus-
Mr.G.GHOUSE PASHA and another.
...Respondents/Judgment Debtors

JDR1.
Mr. Ghouse Pasha.G S/o G.Bhaseer Ahmed
H.No 76-97-106 Weckar Section Colony
Kumool Town & Dist 518004.

JDR2.
Mahaboob Basha .S S/o Abdul Razak Miah
H.No 16/1738 Kadakpura, Kunool Town
Kurnool Dist 518001. ...JDR'S
1.2.VA PRATHI VADULU
(ORDER 21 RU 37.C.P.C NOTICE)
NEXT: 07.10.2025

N. SANJEEVA RAYUDU,
V. THIRUPALU,
DHR SAID ADVOCAT, KURNOOL.

మహారాజశ్రీ గౌరవనీయులైన 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఆదోని
E.P. No.200 of 2024 in A.A. No.170/2019

Between:-
M/S Shriram Finance limited.,
Rep. by its GPA Holder Sri. M.Sanjanna.
…Decree Holder
Versus
S. TAHER BASHA & Other
Jdr No.2: Wajid Basha S S/o Abdul Khadar,
H No:3/309-1, Syed peta Street,
Adoni Town, Kurnool, (Dt), A.P.
…Judgment Debtors

2, వ ప్రతివాదికి ఆర్డర్ 21 రూల్ 37 సి.పి.సి. నోటీసు :

పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2 వ ప్రతివాదులైన (JDr.2) మీ పైనా ఆర్బిట్రేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule.37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట 10-10-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఆదోని కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 10.10.2025

Sri. B.Veeresh,
Sri. G. Uday Kumar Yadav
Dhr తరపు న్యాయవాదులు, ఆదోని.

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి

నాణ్యత పాటించాలి : కమిషనర్

ప్రజాశక్తి - గోనెగండ్ల

నూతన డ్రెయిన్ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి సూచించారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని సాయి నగర్‌లో బ్లాసమ్ కిడ్స్ స్కూల్ దగ్గర నూతన డ్రెయిన్ నిర్మాణ పనులు పరిశీలించారు. డిఇఇ రాజు నాయక్, ఎఇ ప్రతాప్ ఉన్నారు. పట్టణంలోని హెచ్‌బిఎస్ కాలనీలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంట నమోదు వేగవంతం చేయాలి : ఎఒ

ప్రజాశక్తి - మంత్రాలయం

రైతులు సాగు చేసిన పంటల నమోదు ప్రక్రియను వేగంగా, జాగ్రత్తగా నమోదు చేయాలని ఎఒ జీరా గణేష్ ఆదేశించారు. సోమవారం ఆయన అధ్యక్షతన స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో పంట కోత ప్రయోగంపై ఎవిఇఒ సూర్య ప్రకాష్ వ్యవసాయ సహాయకులకు, గ్రామ ఉధ్యాన సహాయకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పత్తి, వరి పంటల కోత ప్రయోగం గురించి వివరించారు. ఇందులో వరి పంట ప్రయోగం కోసం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద 30, జనరల్ సిసిఇ కింద 6, పత్తి పంట కోత ప్రయోగం కింద 12 జనరల్ సిసిఇలు ఉన్నాయని తెలిపారు. రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాల గురించి సమీక్షించినట్లు చెప్పారు. ఎఇఒ తిరుమల రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఒ గణేష్

ఆదోని జిల్లాకు మద్దతు ఇవ్వాలి

- ఛైర్మన్‌కు కోరిన జెఎసి నాయకులు

మున్సిపల్ ఛైర్మన్‌ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లా కోసం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసి మద్దతు ఇవ్వాలని జిల్లా సాధన జెఎసి నాయకులు కోరారు. సోమవారం ఆదోని మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి, నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. కచ్చితంగా చర్చించి తీర్మానం చేసి పంపుతామని ఆమె హామీ ఇచ్చారు. ఆదోని జిల్లా సాధన జెఎసి కన్వీనర్ నూర్ అహ్మద్, కోదండ, గౌరవ సలహాదారు దస్తగిరి నాయుడు వాల్మీకి, ఆదినారాయణ, ఆదోని జిల్లా సమితి మండల కన్వీనర్ నరేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

విద్యుత్ కోత లేకుండా చూడాలి

- సబ్ కలెక్టర్‌కు బాధితుని వినతి

ప్రజాశక్తి - ఆదోని

ఆస్పరి మండలం ములుగుందం గ్రామంలో నెల రోజుల నుంచి విద్యుత్ అంతరాయం కలుగుతోందని, సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమయ పాలన లేకుండా విద్యుత్ కోత ఉండడం వల్ల రాత్రి వేళల్లో చీకటిలో విష పురుగులు సంచరిస్తున్నాయని, దీని వల్ల భయాందోళనకు గురవుతున్నామని తెలిపారు. తీవ్ర ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని చెప్పారు. స్పందించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్... ఈ విషయంపై తక్షణమే విచారణ చేపట్టి విద్యుత్ అంతరాయం కలుగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ధనాపురం ఉదయ్, అరవింద్, ఆర్‌పిఎస్ఎఫ్ బాలు ఉన్నారు.

బెస్త కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఆదోని

బెస్త కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన రామాంజనేయులును పలువురు పూలమాల, శాలువాతో సన్మానించారు. సోమవారం వన్‌టౌన్ సిఐ శ్రీరామ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. సమాజం కోసం మంచి కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగాలన్నారు. రామాంజనేయులు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచి చేసిన సేవలను అధిష్టానం గుర్తించి పదవి కట్టబెట్టడం మరింత బాధ్యత పెంచిందని తెలిపారు.

సిఐ శ్రీరామ్‌ను కలిసిన రామాంజనేయులు

రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

ఎస్సీ కాలనీలపై 'కూటమి' నిర్లక్ష్యం

- ఎంఆర్‌పిఎస్ రాస్తారోకో

ప్రజాశక్తి - కౌతాళం

దళితులు నివాసం ఉంటున్న కాలనీలను కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు, జై భీమ్ అధ్యక్షులు అవతారం విమర్శించారు. సోమవారం మండలంలోని ఎరిగేరి గ్రామంలో ఆర్‌డిటి ఎస్సీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్, జై భీమ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థ నిరుపేదల కోసం ఉచితంగా దాదాపు 100 ఇళు నిర్మించి ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వాలు రోడ్లు, డ్రెయినేజీ, నీళ్ల వంటి సౌకర్యాలు కల్పించకపోవడం సిగ్గు చేటన్నారు. కూటమి ప్రభుత్వం, అధికారులు స్పందించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే మండలంలోని ఎస్సీలను ఐక్యం చేసి పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

70 తులాల సుంకులమ్మ అవ్వ వెండి విగ్రహం అపహరణ

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని పచ్చరపల్లి గ్రామంలో సుంకులమ్మ దేవీ 70 తులాల వెండి విగ్రహం చోరీకి గురైంది. ఒకటిన్నర తులం బంగారం ఎత్తుకెళ్లారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు తాళాలు ధ్వంసం చేసి ఆలయం లోపలికి చొరబడి దొంగలించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మారుతి సోమవారం ఆలయాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తుల చేస్తున్నట్లు తెలిపారు. కర్నూలు క్లూస్ టీం విజువల్స్ తీసుకెళ్లారు.

ప్రథమ చికిత్స కరువు..!

- బన్నీస్ లాడ్జీలో భక్తుడు మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో రాత్రి వేళల్లో కనీసం ప్రథమ చికిత్స కూడా అందకపోవడంతో బన్నీస్ లాడ్జీలో భక్తుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మహారాష్ట్ర రాష్ట్రం పుణెకు చెందిన గురురాజ తన బంధువులు 10 మందితో కలిసి శనివారం రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చారు. బన్నీస్ లాడ్జీలో బస చేశారు. ఆదివారం రాత్రి సుమారు ఒంటి గంట సమయంలో 75 ఏళ్ల వయస్సున్న ఆయన బంధువుకు గుండెపోటు రావడంతో ఇబ్బందులు పడ్డారు. ప్రథమ చికిత్స అందకపోవడంతో చివరకు తెల్లవారుజామున 3 గంటలకు మృతి చెందారు. దేశంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో రాత్రి వేళల్లో కనీసం ప్రథమ చికిత్సకు కూడా నోచుకోకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఆదోని
E.P. No.21 of 2023 in A.A. No.774/2019

Between:-
M/S Shriram Transport Finance Co. limited.,
Rep. by its GPA Holder Sri. G Murali.
…Decree Holder
Versus
Jdr No.1: U Viswanath S/o U Veeranna,
H No:1-116, B C Colony, Yatakallu Village,
Aspari Mandal, Kurnool, (Dt), A.P.
Jdr No.2: Madar Sab P S/o Rasool, H No:5-7A,
Inakallu Village, Aspari Mandal, Kurnool, (Dt),
A.P. …Judgment Debtors

1,2, వ ప్రతివాదులకు ఆర్డర్ 21 రూల్ 37 సి.పి.సి. నోటీసు :

పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 1,2 వ ప్రతివాదులైన (JDr.1&2) మీ పైనా ఆర్బిట్రేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule.37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట 10-10-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఆదోని కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 10.10.2025

Sri. M Janardhan
Sri. G. Uday Kumar Yadav
Dhr తరపు న్యాయవాదులు, ఆదోని.

ఎకరాకు రూ.50 వేల పరిహారమివ్వాలి

- రైతుసంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్

ప్రజాశక్తి - గోనెగండ్ల

అధిక వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.50 వేల నష్ట పరిహారం ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు మాలిక్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు కోరారు. సోమవారం గోనెగండ్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ, రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. తహశీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈఏడాది వర్షాలు సకాలంలో కురిసినందున రైతులు పత్తి, ఉల్లి, టమోటా, మిర్చి పంటలను విస్తారంగా సాగు చేశారని తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లి పంటలన్నీ కొట్టుకు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులుమాల యూనుస్, నరసన్న, లింగన్న, ఉసేని, నరసింహుడు పాల్గొన్నారు. **ఆస్పరి** బస్టాండ్ దగ్గర సిపిఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఐ నాయకులు రమేష్, హనుమంతు, బడే సాబ్, రంగన్న, అంజినయ్య, ఉరుకుందప్ప, కృష్ణ, నల్లన్న, రామాంజిని, నాగేష్, బన్నీ, గోపాల్, కృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు. **దేవనకొండ** తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు ఎర్రగోటి శేఖర్ అధ్యక్షతన ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్‌కు, ఎఒకు వినతిపత్రం అందించారు. సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, మండల సహాయ కార్యదర్శి సి.బజారి, సిపిఐ, రైతు సంఘం నాయకులు హరిశ్చంద్ర, కిష్టన్న, భూపేష్, చిన్న మద్దిలేటి, వీరాంజి, రవి, అనుమప్ప, రమేష్, వీరస్వామి, ప్రసాద్, ఓంకార్, భాస్కర్, మాబాష, రషీద్, రంగడు, శ్రీనివాసులు, సురేష్, ఆటో రంగయ్య, మురళీ, కోదండ, రంగస్వామి పాల్గొన్నారు. **చిప్పగిరి** తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇజాద్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి రంగన్న, మండల సహాయ కార్యదర్శి వెంకన్న, నాయకులు రాముడు, ఎఐటియుసి నాయకులు సిద్ధప్ప పాల్గొన్నారు.

గోనెగండ్లలో వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఆస్పరిలో